క్లుప్తంగా

వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట


రాజగోపురాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: పట్టణంలోని పురాతన స్కంధపురి సోమేశ్వరస్వామి దేవస్థానంలో నూతన నిర్మించిన రాజగోపురాన్ని గురువారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రారంభించారు. రాజగోపురంపై కలశం ఏర్పాటు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేకు జాము నుంచే టీటీడీ వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొనేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

6,582 మందికి పింఛన్లు పంపిణీ

జరుగుమల్లి: మండలంలోని 20 గ్రామ సచివాలయాల్లో 6,582 మందికి వలంటీర్లు శుక్రవారం తెల్లవారు జాము నుంచే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. వృద్ధాప్య, చేనేత కార్మికులు, వితంతు, వికలాంగులు, గీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళ, చెప్పులు కుట్టే వారికి, డప్పు కళాకారులు, కిడ్నీ డయాలసిస్ పేషెంట్లకు రూ.1,94,49,000 పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

సింగరాయకొండ(జరుగుమల్లి): పల్స్ పోలియో సందర్భంగా మార్చి 3న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి ఆదేశించారు. గురువారం ఆమె సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వ్యాక్సిన్ నిల్వలు, సిబ్బంది సంఖ్యపై ఆరా తీసి, యాక్షన్ ప్లాన్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి బీవీకే సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం

కందుకూరు రూరల్: ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కందుకూరు జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై కందుకూరు ఇన్‌చార్జి తహసీల్దార్ బి.జనాకందన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 12వ పీఆర్సీ ఐఆర్ 30 శాతం తక్షణమే ప్రకటించాలన్నారు. ఏపీటీఎఫ్ జోన్ కన్వీనర్ ఎస్‌డీ.మునీర్‌బాషా, కౌన్సిలర్ జె.శ్రీనివాసులు, ఏ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

గుడ్లూరు: ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన గుడ్లూరు–తెట్టు ప్రధాన రహదారిలో గురువారం జరిగింది. పోట్లూరు గ్రామానికి చెందిన పంది కూలీలు జామాయిల్ కర్ర కొట్టుడుకు తెట్టు గ్రామానికి ఆటోలో వెళ్తుండగా ఆటో పోట్లూరు దాటిన తర్వాత మూల మలుపు వద్ద అడవి పందులు ఒక్కసారి ఆటోకి అడ్డం రావడంతో ఆటో వాటిని ఢీకొని అదుపు తప్పి రోడ్డు పక్కన తిరగబడింది. డ్రైవర్ సుభాని, కూలీలు నాగరాజు, వర్మలకు గాయాలయ్యాయి. వారిని కావలి తరలించారు.

కూలీల ఆటో బోల్తా

హనుమంతునిపాడు: కూలీల ఆటో బోల్తా పడి ఒక్కరికి తీవ్రగాయాలు మరో ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. రెడ్డెంవారిపల్లి గ్రామానికి చెందిన కూలీలు పెద్ద గొళ్లపల్లి కూలీ పనికి వెళ్లి సాయంత్ర ఇంటికి తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో తిమ్మారెడ్డిపల్లి, పెద్దగొల్లపల్లి మధ్యలో ఉన్న ఏనుగ మంద వాగు బ్రిడ్జి వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. లక్ష్మీదేవికి తీవ్రగాయాలు కాగా.. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక


మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన సూరారెడ్డిపాలెం గ్రామస్తులు


మంత్రి సురేష్ సమక్షంలో పార్టీలో చేరిన వావిలేటిపాడు వాసులు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుల,మత,పార్టీలకు అతీతంగా చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు ఊపందుకున్నాయి. మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామానికి చెందిన 30 మంది గురువారం ఉదయం సింగరాయకొండలో మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో పార్టీలో చేరారు. సూరారెడ్డిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సుధాకర్ ఆధ్వర్యంలో ఏడు కుటుంబాలకు చెందిన 30 మందికి మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. మంత్రి నియోజకవర్గానికి చేస్తున్న సేవలు, అభివృద్ధి పథకాలు చూసి పార్టీలో చేరామన్నారు.

వావిలేటిపాడుకు చెందిన పది కుటుంబాలు

జరుగుమల్లి: మండలంలోని వావిలేటిపాడు గ్రామం అరుంధతి నగర్‌కు చెందిన 10 కుటుంబాలు బుధవారం రాత్రి మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తిన మదన మనోహరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో రావి నూతల మహేంద్ర, పులకా బాలయ్య, యేగురి రాంబాబు, జడా రమేష్, గొడపేరి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షుడు కొమ్మాలపాటి మధు, జరుగుమల్లి మండల పార్టీ ఉపాధ్యక్షుడు దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామ చంద్రరావు, తగరం రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పాడంటే చేస్తాడంతే..


టంగుటూరు సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం


కె.ఉప్పలపాడు నుంచి ఎం.నిడమానూరు మధ్య జేసీబీతో మరమ్మతులు

● మంత్రి సురేష్ చొరవతో రోడ్లకు మరమ్మతులు

టంగుటూరు: గత కొన్నేళ్లుగా సాంకేతిక లోపాల కారణంగా నిలిచిన టంగుటూరు సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రోడ్డు, కె.ఉప్పలపాడు నుంచి ఎం.నిడమానూరు వరకు రోడ్డు మరమ్మతు పనులు మంత్రి సురేష్ చొరవతో ప్రారంభమయ్యాయి. ఈ రహదారుల్లో ప్రయాణించేందుకు వాహనదారులు ఇబ్బందిపడుతున్న విషయాన్ని గ్రహించిన మంత్రి సురేష్ తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్నారు. దీంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న సంక్షేమ పాలనకు బ్రహ్మరథం


పి.నాగులవరంలో వైఎస్‌ఆర్‌సీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో దద్దాల


పామూరు: పార్టీ నాయకులతో మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

వెలిగండ్ల: రాష్ట్ర ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు బ్రహ్మరథం పడుతున్నారని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని పందువ నాగులవరం పంచాయతీలో ముక్కు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోలో చేరగా వారికి సమన్వయకర్త దద్దాల నారాయణయాదవ్, జెడ్పీటీసీ గుంటకలు పార్టీ కండవావేసి ఆహ్వానించారు. డాక్టర్ దద్దాల మాట్లాడుతూ సంక్షేమ పాలన చూసి వైఎస్సార్ సీపీలోకి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయన్నారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా పార్టీ, కులం, మతాలకు అతీతంగా పేదలకు దరిచేర్చిన ఏకైక సీఎం జగన్ అన్నారు. ముక్కు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. పార్టీలో చేరినవారిలో ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కుమ్మరికుంట గంగయ్య, మన్నేపల్లి ఇర్మియా, మరియమ్మ, మరియదాసు, బద్దిపూడి రాజు, కుమ్మరికుంట నవీన్, వెంకటేశ్వర్లు, దమ్ము మోహన్, మన్నేపల్లి బాలయ్య, షేక్ ఖాసింవలి, విజయ్‌కుమార్, జుటికే రాజు, మన్నేపల్లి రాజు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, దాసరి పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, మన్నేపల్లి ఏసేబు, జొన్నలగడ్డ తిరిపాలు, కుమ్మరికుంట జార్జ్, మస్తాన్, ముక్కు శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంపీలు రాజు, ఖాసీం ఉన్నారు. ముందుగా గ్రామ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామన లక్ష్మీకాంతం తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ నాగూర్ యాదవ్, కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కటికల వెంకటరత్నం, ఎంపీటీసీ నాగేశ్వరరావు, పందువ సర్పంచ్ దమ్ము కేశవులు, జేసీఎస్ కన్వీనర్ సుబ్రమణ్యం, సర్పంచ్ ఎలికా నారాయణ, గాలి తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ జనార్దన్, నాయకులు వెంకటేశ్వర్లు, కోఆప్షన్ అమీద్, వెంకటరామయ్య, ఆదినారాయణరెడ్డి, ముక్కు కృష్ణారెడ్డి, రాయల సుబ్బారావు, ఆకుల రాజ్‌కుమార్, ఆరెకటిక చైర్మన్ దాదా లక్ష్మీకుమారి, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి, మాజీ సర్పంచ్ ముసలయ్య పాల్గొన్నారు.

విజయదుందుభి మోగిద్దాం

పామూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయదుందుభి మోగిచేందుకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. గురువారం పామూరు పార్టీ నాయకులు డాక్టర్ కోటపాటి కార్తీక్‌తోపాటు పలువురిని కలిసి రానున్న ఎన్నికలపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన తీరుపై చర్చించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, డాక్టర్ కోటపాటి కార్తీక్, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జొన్నలగడ్డ గోవిందయ్య, సర్పంచ్ దారపనేని కొండబాబు, పిన్నిక రత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ చెనికల శ్రీను, సలీం, యోగీశ్వరరెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జన ఔషధి కేంద్రంతో భరోసా


జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సమన్వయకర్త డాక్టర్ దద్దాల, డీసీవో, ఎంపీపీ

పామూరు: జన ఔషధి కేంద్రాల ద్వారా 1759 రకాల ఔషధాలను ప్రభుత్వం 50 శాతం నుంచి 90 శాతం వరకు తక్కువ ధరలకే అందజేసి పేదల ఆరోగ్యానికి భరోసానిస్తోందని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీబీ చైర్మన్ వై.ఎం.ప్రసాద్‌రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ (డీసీఓ) పోలిశెట్టి రాజశేఖర్ అన్నారు. గురువారం పామూరులోని నెల్లూరు రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పామూరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇక్కడ తక్కువ ధరలకే మందులు అందుతాయన్నారు. మందుల అమ్మకాలను పీడీసీసీబీ చైర్మన్ వై.ఎం.ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పలు విభాగాల నేతలు షేక్ చాంద్ బాషా, కల్లూరి రామిరెడ్డి, యాదాల సాయి కిరణ్, పువ్వాడి రాంబాబు, గట్లా విజయ భాస్కర్ రెడ్డి, ఏసురత్నం, గుంటక తిరుపతిరెడ్డి, షేక్ అబ్దుల్, జి.శ్రీకాంత్‌రెడ్డి, సూది శ్రీనివాసులు, కరుణాకర్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ మౌలమ్మ, సూపర్‌వైజర్ దివ్య, సీఈఓ యస్.శేషిరెడ్డి, గోవిందయ్య, తిరిపాలు, చెనికల శ్రీను, షేక్ సలీం పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు


అవగాహన కల్పిస్తున్న విద్యాశాఖ అధికారులు

లింగసముద్రం: మండలంలోని పెదపవనిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మార్చి 1 నుంచి 15 వరకు జరుగు ఇంటర్ పరీక్షలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ స్నేహలత, డిపార్ట్‌మెంటల్ అధికారి బీవీ కాశీరత్నం గురువారం చెప్పారు. జిల్లా ఆర్ఐఓ సూచనల మేరకు ఇన్విజిలేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీసీ కెమేరాల పర్యవేక్షణలో నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమని తెలిపారు. లింగసముద్రం, గుడ్లూరు మండలం మొగుళ్ళూరు నుండి వచ్చే విద్యార్థులు ఉదయం 8.30 గంటల్లోపు గురుకులానికి చేరుకోవాలన్నారు. కళాశాల దగ్గరలో ఎలాంటి జెరాక్స్ షాపులు తెరిచి ఉండకూడని.. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు.

జగనన్న గృహాల పట్టాలు పంపిణీ

వలేటివారిపాలెం: మండల కేంద్రమైన వలేటివారిపాలెం తహసీల్దార్ కార్యాలయంలో 688 మందికి జగనన్న గృహాలు పట్టాలు గురువారం పంపిణీ చేసినట్లు తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. ఎంపీపీ మౌనిక అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంటూరి భారతి హాజరై మాట్లాడారు. డీటీ భాస్కర్, ఈఓఆర్‌డీ సుమంత్, సర్పంచ్ ఓబులుకొండయ్య, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు హరిబాబు, చిన్నబ్బాయి, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.


ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

లింగసముద్రం: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఇళ్ళ పట్టాలు మంజూరు చేశారు. స్థానిక హసీల్దార్ శ్రీచరణ్ మాట్లాడుతూ ఉచితంగా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామని చెప్పారు. ఎంపీడీఓ శేషుబాబు, డీటీ టి.ప్రసాద్, సర్పంచ్‌లు పులిపెదరాఘవులు, వంటేల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ కన్వీనర్ పిచ్చపాటి తిరపతి రెడ్డి, నాయకులు వెన్నపూస కొండారెడ్డి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు ఇళ్ల పట్టాల పంపిణీ

ఉలవపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుందని డీటీ వీరయ్య తెలిపారు. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి పాల్గొంటారని తెలిపాం

పోలియో చుక్కలపై అవగాహన


ర్యాలీలో మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం స్థానిక కాశిరెడ్డి గిరిజన కాలనీలో వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి 3, 4, 5వ తేదల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన క్యాక్రమం నిర్వహించారు. హెచ్ఎంపీవీ నర్సారెడ్డి, పారా లీగల్ వలెంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్‌బాబు, జీఎస్ అండ్ జీడీకే ఫౌండేషన్ కో ఆర్డినేటర్ నవకుమార్, ఎన్ఎంలు లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

టంగుటూరు: మండలంలోని అన్ని పాఠశాల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీవీ రామన్ గొప్పదనాన్ని, సమాజానికి సైన్స్ ఆవశ్యకతను వివరించి, విద్యార్థులకు బహుమతులు అందించారు. జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 ప్రాజెక్టులను విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

సీఎస్‌పురం (పామూరు): మండల కేంద్రమైన సీఎస్‌పురం కేజీబీవీ విద్యాలయంలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని సీఎస్ ఈ.నాగభూషణం తెలిపారు. ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదన్నారు.

పామూరు: కేంద్రమైన పామూరులోని రెండు కేంద్రాల్లో శుక్రవారం పరీక్షలు ప్రారంభం కానున్నాయని సీఎస్‌లు జె.సురేష్‌రెడ్డి, శివశంకర్‌లు తెలిపారు. కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సెబ్ అధికారులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు చెప్పారు. గురువారం తెల్లవారు జామున మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఉన్న మన్నేరు నుంచి ఇసుక తరలిస్తున్నారనే సమాచారం సెబ్ ఎస్సై దీప్తి కరంత్‌కు అందడంతో సిబ్బందితో వెళ్ళి మన్నేరులో ఇసుకను నింపుతున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.

బీమా నిధులు మంజూరు చేయాలి

పామూరు: పశునష్ట పరిహారం, బీమా నిధులను మంజూరు చేయాలని గొర్రెల పెంపకం దారుల కమిటీ జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు అన్నారు. మోట్రావులపాడులో గురువారం మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో గొర్రెలు, మేకల పెంపకందారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారన్నారు. నాయకులు మెడబలిమి బ్రహ్మయ్య, యోగయ్య ఉన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు ఉపయోగించుకోండి

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల పేద ప్రజలకు ఎంతో శ్రేయస్కరంగా ఉన్నాయని డాక్టర్ ఆయేషా అన్నారు. గురువారం రెడ్డెం వారిపల్లిలో ఇంటింటికి వైద్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు సోకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలిచ్చారు.

వైభవంగా సామూహిక ఉపనయనం


వైభవంగా నిర్వహిస్తున్న సామూహిక ఉపనయనం

కనిగిరి రూరల్: పట్టణంలోని మణికంఠ గ్లాస్ వర్క్ ఆవరణంలో గురువారం విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి గురువాచారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచార్యులు హాజరయ్యారు. కుందుర్తి సీతారామాంజనేయులు, పొన్నపల్లి బ్రహ్మనందం, ఫణిదపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఆలయ శంకుస్థాపన

కనిగిరి రూరల్: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. పీఠాధిపతులు, వేద పండితులుచే విశిష్ట పూజా కార్యక్రమాలు అత్యంత నియమనిష్టలతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి శ్రీనివాసులు, కొలిపర్తి వెంకటస్వామి, బచ్చు రమేష్, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.15,56,000

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం కొండ మీద ఉన్న కళ్యాణ మండపంలో గురువారం 5 ఐటమ్‌లకు వేలం నిర్వహించారు. రూ.15,56,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమం పర్యవేక్షణ అధికారి వీపీఎల్ రవీంద్రనాథ్ సమీక్షంలో నిర్వహించినట్లు తెలిపారు.

కొండపిలో పొగాకు వేలం ప్రారంభం

● కేజీ ధర రూ.230

కొండపి(జరుగుమల్లి): కొండపి పొగాకు వేలం కేంద్రంలో గురువారం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. తొలిరోజు జువ్విగుంట గ్రామ రైతులు 18 బేళ్లను వేలానికి ఉంచారు. కేజీ పొగాకు రూ.230 పలికింది. కార్యక్రమంలో చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, సెక్రటరీ దివి వేణుగోపాల్, బోర్డు మెంబర్ బొడ్డపాటి బ్రహ్మయ్య, మాజీ సెక్రటరీ మధుసూధనరావు, బ్లాక్ సాయిల్ వర్జీనియా ప్రెసిడెంట్ పోతుల నరసింహారావు, యాక్షన్ సూపరింటెండెంట్ జి.సునిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలనలో వలంటీర్ల పాత్ర కీలకం


వెలిగండ్లలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ, నాయకులు

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో వలంటీర్ల పాత్ర కీలకమని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. గురువారం హుసేన్‌పురంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రామన మహాలక్ష్మి ఎంపీడీఓ రామచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రామన తిరుపతరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లా సుబ్రహ్మణ్యం, సొసైటీ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వెలిగండ్ల సర్పంచ్ తాతపుడి సురేష్ బాబు, గంజి రవీంద్ర, చిలకల నారాయణ రెడ్డి, గెండెల వెంకటరెడ్డి, శివరామయ్య పాల్గొన్నారు.

నేడు మోపాడులో వైద్య శిబిరం

పామూరు: మండలంలోని మోపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో నేడు శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ దాసరి హరిబాబు తెలిపారు. ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.